A1TV NEWS

నేటి
APTEL 2023/16425

# ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 167 గురువారం 18 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

## మరో మూడు రోజులు సంక్రాంతి సెలవులు పొడగింపు.




ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 17: ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సెలవులను మరో 3 రోజులు పొడిగించారు. ఈ నెల 22న పాఠశాలలు తిరిగి తెరచుకోనున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ ప్రకటించారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ఘనంగా జరుపుకునే పండగల్లో సంక్రాంతి టాప్‌లో ఉంటుంది. అలాగే ఈ పండగలకు స్కూల్స్, కాలేజీలకు ఎక్కువ రోజులు సెలవులు కూడా వస్తాయి. ఏపీ సర్కారు విడుదల చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. జనవరి 11వ తేదీ నుంచి జనవరి 16వ తేదీ వరకు మాత్రమే సంక్రాంతి సెలవులు ప్రకటించారు. అయితే దీనిపై ఏపీ ఉపాధ్యాయ సమాఖ్య, ఉపాధ్యాయ సంఘాలు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. గతంలో కనీసం 10 రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఇచ్చేవారని.. ఇప్పుడు మారిన పరిస్థితులరీత్యా సెలవులు తగ్గించడం సరికాదని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం.. జనవరి 9 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు నిర్ణయించింది. 19వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం అవుతాయని పేర్కొంది. అయితే పండుగ అయిపోయిన వెంటనే పిల్లలు పాఠశాలకు రాలేరని తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నుంచి వినతులు రావడంతో మరో మూడు రోజులు సెలవులు పొడిగిస్తూ.. తాజాగా ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది

### ఎన్నికల ముందర చంద్రబాబు
# మళ్లీ జైలుకే నా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 17

త్వరలోఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీతోపాటు, లోక్ సభకీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి ఆంధ్రప్రదేశ్‌లో. ప్రధాన రాజకీయ పార్టీలు అస్త్ర శస్త్రాల్ని సిద్ధం చేసుకుంటున్నాయి.తామే అధికారంలోకి వస్తామని టీడీపీ అంటోంది. వైనాట్ 175 అంటోంది టీడీపీ. జనసేన %--% టీడీపీ కలిసి పొత్తు పెట్టుకున్న దరిమిలా, ఈక్వేషన్ ఒకింత రసవత్తరంగా కనిపిస్తోంది.సరిగ్గా ఇదే సమయంలో, స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసుకి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడికి షాక్ తగిలింది. ఇది అలాంటిలాంటి షాక్ కాదు, సుప్రీం షాక్.

17-ఎ చట్టాన్ని పాటించకుండా, తనను అక్రమంగా అరెస్టు చేశారనీ, ఈ కేసు చెల్లదనీ 'క్వాష్ పిటిషన్' దాఖలు చేశారు చంద్రబాబు, సుప్రీంకోర్టులో. మంగళవారం ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిజానికి, క్వాష్ పట్ల సుప్రీం సానుకూలంగా స్పందిస్తుందనీ, కేసు కొట్టివేయబడుతుందని టీడీపీ భావించింది.కానీ, విస్తృత ధర్మాసనానికి కేసుని రిఫర్ చేస్తూ, ద్విసభ్య ధర్మాసనం తేల్చి చెప్పింది. దాంతో, చంద్రబాబుకి షాక్ తగిలినట్లయ్యింది. 17-ఎ వర్తింపు విషయమై ఇద్దరు న్యాయమూర్తులు పరస్పర భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం గమనార్హం. ఒకరేమో, అది చెల్లుతుందనీ, ఇంకొకరు చెల్లదనీ చెప్పడంతోనే ఈ సమస్య. మరోపక్క, రేపో మాపో చంద్రబాబు అరెస్టవుతారంటూ వైసీపీ అను'కుల' మీడియా ప్రచారం చేస్తుండడం గమనార్హం. విస్తృత ధర్మాసనం ఏర్పాటు, కేసు విచారణ.. ఈ తతంగమంతా పూర్తయ్యేటప్పటికి, ఎన్నికల తంతు కూడా



పూర్తయిపోవచ్చు. ఈలోగా ఏపీ సీఐడీ ఒకింత చురుగ్గా వ్యవహరిస్తే, చంద్రబాబు మళ్ళీ జైలుకు వెళ్ళాల్సి వస్తుంది. అదే గనుక జరిగితే, చంద్రబాబు జైల్లో వుండగానే, ఎన్నికలు పూర్తయిపోతాయన్నమాట.

# సీఎం జగన్‌కు షాక్...
## మరో చెల్లెలు కాంగ్రెస్‌లో చేరికకు సిద్ధం..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 17:

ఏపీలో వైసీపీ చీఫ్, సీఎం జగన్ కు మరో చెల్లెలు షాక్ ఇవ్వబోతోంది. జగన్ సోదరి, వైయస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ నర్రెడ్డి సునీత రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలు అడుగు పెడుతున్నారు.ఆమె త్వరలో కాంగ్రెస్ లో చేరబోతున్నారు. షర్మిల పీసీసీ అధ్యక్షురాలుగా ఏపీలో చక్రం తిప్పబోతున్న సమయంలో సునీత కూడా కాంగ్రెస్ లో జాయిన్ అవ్వాలనుకోవడం రాజకీవర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య తరువాత ఆమె కుమార్తె సునీతా రెడ్డి యాక్టివ్ అయ్యారు. వివేకా హత్య కేసులో సీబీఐ విచారణకు కీలకమైన సమాచారం ఇచ్చారు. అంతేకాదు.. కోర్టుల్లో కేసుల్లో కూడా సునీత ఇంప్లీడ్ అయ్యారు. తన తండ్రిని చంపిన వారికి శిక్ష పడాలని న్యాయ పోరాటం చేస్తున్నారు. ఇప్పుడు ఏపీలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి



సునీత అడుగు పెట్టబోతున్నారు. వైఎస్ జగన్ కు అపోజిట్ గా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. ఇప్పటికే సోదరి షర్మిల ఏపీ పీసీసీ పగ్గాలు చేపట్టడంతో.. తాను కూడా ఆ పార్టీలోనే జాయిన్ అవ్వాలని సునీత నిర్ణయించారు. అంతే కాదు పార్టీ ఆదేశిస్తే కడప ఎంపీ??? లేదంటే పులివెందుల ఎమ్మెల్యే??? అభ్యర్థిగా పోటీ చేయాలని సునీత నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిలను కాంగ్రెస్ హై కమాండ్ నియమించింది. కాంగ్రెస్ అధిష్టానం ఓ ప్రకటనలో తెలిపింది. పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు పదవీకి రాజీనామా సంగతి తెలిసిందే. గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించింది. షర్మిల పార్టీలో చేరే సమయంలోనే పదవీ వీడేందుకు సిద్ధమని రుద్రరాజు ప్రకటించారు. షర్మిల ఇటీవల తన పార్టీ వైఎస్ఆర్ టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. రెండు మూడు నెలల్లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే బాధ్యతలను షర్మిలకు హై కమాండ్ అప్పగించింది. కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల చేరికతో... ఏపీ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

## పవన్ కళ్యాణ్‌ను కలిసిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల.

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 17:

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జనసేన అధినేత పవన్ కల్యాణ్?ను కలిశారు. హైదరాబాద్?లోని ఆయన నివాసానికి వెళ్లిన ఆమె కాసేపు ముచ్చటించారు. అనంతరం పవన్ కు తన కొడుకు రాజారెడ్డి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. పెళ్లికి తప్పకుండా హాజరుకావాలని కోరారు. షర్మిల ఇప్పటికే తన సోదరుడు, ఏపీ సీఎం జగన్?తో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి హరీశ్ రావు, ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు సహా పలువురు రాజకీయ ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కొడుకు పెళ్లికి వచ్చి ఆశీర్వదించాలని కోరారు. షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహం ఫిబ్రవరి 17న ప్రియా అట్లూరితో జరగనుంది. జనవరి 18న నిశ్చితార్థం కార్యక్రమం నిర్వహించనున్నారు. రాజా రెడ్డి అమెరికాలో చదువుకుంటున్న సమయంలో ప్రియా అట్లూరితో




పరిచయమైంది. అది కాస్తా ప్రేమగా మారింది. కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న వారిద్దరూ పెద్దలను ఒప్పించి పెళ్లికి సిద్ధమయ్యారు. అమెరికాలో పుట్టి పెరిగిన ప్రియా అట్లూరికి అక్కడి పౌరసత్వం ఉంది.

# జనసేనలోకి కొణతాల..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 17: రానున్న ఎన్నికల నేపథ్యంలో ఏపీలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ బుధవారం హైదరాబాద్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో భేటీ అయ్యారు.త్వరలోనే కొణతాల రామకృష్ణ జనసేనలో చేరనున్నట్లు తెలిసింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ స్థానం బరిలోకి దిగాలని కొణతాల రామకృష్ణ భావిస్తున్నారు. తన ఎంపీ టికెట్ ఇవ్వాలని కొణతాల ఆశిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు అనుగుణంగా కొణతాల రామకృష్ణ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. మంచిరోజు చూసుకొని ఈ నెలలోనే జనసేనలో కొణతాల రామకృష్ణ చేరనున్నట్లు సమాచారం. రాష్ట్ర రాజకీయాలు, ఉత్తరాంధ్రలో రాజకీయ పరిస్థితులపై పవన్ -కొణతాల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది.


మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఒకప్పుడు ఉత్తరాంధ్ర రాజకీయాల్లో కాంగ్రెస్ నేతగా, మంత్రిగా శాసించిన నేత. గవర సామాజిక వర్గానికి చెందిన కొణతాల.. నాలుగు దశాబ్ధాలుగా రాజకీయాల్లో వున్నారు. 1989లో తొలిసారిగా కాంగ్రెస్ తరపున అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. 2009లో ఓటమి పాలైనప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి రావడంతో కొణతాల హవా నడిచింది. అనంతరం రాష్ట్ర విభజనతో కొణతాల రామకృష్ణ కాంగ్రెస్‌ను వీడి వైసీపీలో చేరారు. 2014లో వైసీపీ ఓటమి పాలవ్వడం, విశాఖ ఎంపీగా విజయమ్మ ఓడిపోవడంతో కొణతాలకు పార్టీ హైకమాండ్‌తో గ్యాప్ వచ్చినట్లు వార్తలు వినిపించాయి. అనంతరం ఆయన పూర్తిగా సైలెంట్ అయిపోయారు. అనంతరం ఆయన టీడీపీలో చేరతారని ఊహాగానాలు వినిపించాయి. ఆయన రాజకీయాలుకు దూరంగా ఉన్నప్పటికీ రైతు సమస్యలు, చెరకు సాగులు ఇబ్బందులు, షుగర్ ఫ్యాక్టరీలు మూతపడటం వంటి వాటిపై కొణతాల రామకృష్ణ పోరాటం చేస్తూ వచ్చారు. ఆయన ఇటీవల యాక్టివ్ పాలిటిక్స్ వైపు కొణతాల దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది. ఆయన జనసేనలో చేరతారని ప్రచారం జరుగుతోంది. పవన్‌తో భేటీ కావడంతో ఆయన జనసేనలో చేరతారని ఖరారైంది.



## అయోధ్య శ్రీరామ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి చంద్రబాబుకు ఆహ్వానం.

ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 17:

అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారతదేశం సగర్వంగా హిందుత్వాన్ని చాటేలా, అత్యంత చారిత్రాత్మక కట్టడం గా నిర్మించిన 2500 సంవత్సరాల పాటు ప్రకృతి విపత్తులను తట్టుకొని నిలబడేలా నిర్మిస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి, రామ్ లల్లా విగ్రహాల ప్రాణ ప్రతిష్టకు సమయం ఆసన్నం అవుతోంది. దేశవ్యాప్తంగా ప్రజలు అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్యకు వెళ్లాలని ప్రయత్నాలు సాగిస్తున్నారు.దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు, ప్రత్యేక రైళ్ళు కూడా ఏర్పాటు చేసి భక్తులను అయోధ్యకు చేర్చనున్నారు. అయోధ్యలో రామయ్యకు జరిగే పట్టాభిషేకాన్ని చూడాలని ఆ మహత్కార్యాన్ని కళ్ళారా చూసి తరించాలని ప్రతి ఒక్కరు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న వారందరి కోరిక తీరుతున్న సమయంలో రామయ్య తాను పుట్టిన నేలమీద తిరిగి నడయాడబోతున్నాడు.ఇదే సమయంలో దేశ, విదేశాలలోని ప్రముఖులకు రామ మందిర ప్రారంభోత్సవ ఆహ్వానాలను పంపిస్తున్నారు రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వాహకులు, విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు. ఇప్పటికే అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం మరియు శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు ఏపీ నేతలకు ఆహ్వానం అందింది. సినీ నటుడు చిరంజీవికి, మోహన్ బాబు తదితరులకు కూడా ఆహ్వానాలు అందాయి. ఈనెల 22వ తేదీన అత్యంత వైభవోపేతంగా అయోధ్యలోని రామ మందిరంలో శ్రీ రామ్ లల్ల విగ్రహ ప్రతిష్టాపన జరగనుంది. విగ్రహ ప్రతిష్టాపనకు నిన్నటి నుండి సాంప్రదాయబద్ధమైన ముందస్తు క్రతువులు ప్రారంభమయ్యాయి. 22వ తేదీన జరగనున్న ఈ చారిత్రాత్మక ఘట్టానికి 150 దేశాల నుంచి నాలుగు వేల మంది ప్రముఖులు అతిథులుగా హాజరుకానున్నారు.తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబుకు కూడా అయోధ్య రామాలయంలో శ్రీరామ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం అందింది. అక్కడకు వెళ్ళే అతిథుల కోసం కూడా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు. టెంట్ హౌస్ లను నిర్మించి వారికి కావాల్సిన వసతి సౌకర్యం కల్పించే పనిలో ఉన్నారు



# రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే శిల్పా రవి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 17:

డా. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, స్మృతి వనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషమహానేత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాణత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అవిష్కరణ, స్మృతివనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని, వేలాదిగా ఈ మహోన్నత కార్యక్రమానికి తరలిరావాలని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కార్యక్రమ వివరాలను వారు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ... ఈనెల19వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో 20ఎకరాల సువిశాల ప్రాంగణంలో 404 కోట్ల వ్యయంతో 125 అడుగుల ఎత్తైన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని, అలాగే స్మృతి వనాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి



ప్రారంభించనున్న నేపథ్యంలో వేలాదిగా విజయవాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు. డా. అంబేద్కర్ ను సూర్తిగా ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే చెందిన వారుమాత్రమే కాదని, ఆయన అందరివాడని అన్నారు. మహానేత విగ్రహాన్ని ఈనెల 19వ తేదీ విగ్రహా ఆవిష్కరణ, స్మృతివనం, అందులో వివిధ బ్లాక్లు ప్రారంభించనున్నారని, ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి నంద్యాల నియోజకవర్గ ప్రజలు వెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖరరెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి కారురవికుమార్, సంద్యాల పట్టణ అధ్యక్షులు పున్నాశేషయ్య, జాకీర్ హుస్సేన్ , మాజీ కౌన్సిలర్ అనీల అమృతరాజ్, వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకరరెడ్డి, బీమనిపల్లి వెంకట సుబ్బయ్య, రామచంద్రుడు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శంకరానాయక్, వైఎస్సార్సీపీ రాయలసీమ జోన్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయిరాంరెడ్డి, బసవేశ్వరరెడ్డి, శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలో జరగబోయే టీడీపి బహిరంగ సభకు సన్నాహాలు చేస్తున్న రాష్ట్ర కార్యదర్శులు.

ఆంధ్ర ప్రగతి ప్రొద్దుటూరు జనవరి 17:

ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి ఉక్కు ప్రవీణ్ రెడ్డి ఇంట్లో సభ ఏర్పాట్ల పైన సీనియర్ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ వహీద్ భాషా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, వారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పటాన్ జాకీర్, రామకృష్ణ యాదవ్ మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 19వ తారీఖున కమలాపురంలో జరగబోయే చంద్రబాబు నాయుడు మీటింగ్ కు సంబంధించి భారీ ఏర్పాట్ల గురించి ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇన్చార్జి ఉక్కు ప్రవీణ్ రెడ్డి వారి గృహంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం రూరల్ అబ్జర్వర్ గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ వహీద్ భాష, తెలుగుదేశం పార్టీ



రాజుపాలెం మండలం అబ్జర్వర్ గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, ప్రముఖ పరిశీలకుడిగా రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొని జన సమీకరణ కోసం ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది

# నియోజకవర్గ స్థాయిలో విజేతగా నిలవాలి.

**-మండల స్థాయిలో పుట్టిన గ్రామం పేరు నిలబెట్టడం అభినందనీయం.**

**- జట్టును ప్రత్యేకంగా అభినందించిన నేటి వార్త దినపత్రిక.**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జనవరి 17:

రాష్ట్ర ప్రభుత్వం ఆడుధామ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం వల్లే లింగాపురం గ్రామం నేడు మండల స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించడం చాలా అభినందనీయమని నేటి వార్త జిల్లా ఇన్చార్జ్ ఇస్మాయిల్ తెలిపారు. మండల స్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా హెూరాహెూరీగా జరిగిన క్రికెట్ పోటీలలో లింగాపురం జట్టు కెప్టెన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విజేతగా నిలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో నియోజకవర్గం స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలన్నారు. మండల స్థాయిలో విజేతగా నిలిచి గ్రామం పేరు నిలబెట్టినందుకు నేటి వార్త దినపత్రిక



ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి ఇస్మాయిల్ విజేతగా నిలిచిన కెప్టెన్ శ్రీనివాసులు జట్టు సభ్యులకు ప్రత్యేకంగా ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు తమను ప్రోత్సహించినందుకు నేటి వార్త యాజమాన్యానికి జిల్లా ఇన్చార్జ్ ఇస్మాయిల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# క్లాప్ డ్రైవర్లు గడ్డి తింటూ నిరసన తెలియజేశారు.

**-32 వ రోజుకీ చేరుకున్న మునిసిపల్ క్లాప్ డ్రైవర్ల సమ్మె.**

ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 17:

మున్సిపల్ క్లాప్ డ్రైవర్లు కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట క్లాప్ డ్రైవర్లు గడ్డి తింటూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ సిటీ సిఐటియు నగర నాయకులు డి.కుమార్ గారు అధ్యక్షత వహించారు. 32వ రోజు సమ్మె కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు నగర అధ్యక్షులు డి అబ్దుల్ దేశాయ్ గారు కార్మికులను ఉద్దేశించిమాట్లాడుతూ కార్మికులు గత 32 రోజులుగా పెండింగ్ లో ఉన్న12నెలలజీతాలు ఇవ్వాలని, ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని, పని భద్రత, వీక్లీ ఆఫ్ లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అగ్రిమెంట్ ప్రకారం 18,500 జీతం ఇవ్వాలని, న్యాయమైన డిమాండ్లతో సమ్మె చేస్తుంటే అధికారులు కానీ,ప్రజాప్రతిని గాని,ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. కర్నూల్ నగరంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తుందని, గాలికి చెత్తంతా డ్రైనేజీకాలువలో పడిమురిగిపోయి దుర్గంధ వాసనతో దోమలకు నిలయాలుగా దోమలు విపరీతంగా పెరిగి పెరిగిపోయి విష జ్వరాల బారిన ప్రజలు పడే ప్రమాదం ఉన్నది . కనుక ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అధికారాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి నగరాన్ని చెత్త మయంగా కాకుండా స్వచ్ఛ నగరంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలలో ప్రభుత్వం పైన వ్యతిరేకత పెరిగి త్వరలో రాబోతున్న ఎన్నికల్లో ప్రజలు వైయస్సార్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు క్లాప్ డ్రైవర్ యూనియన్ నాయకులు రఘుశేఖర్,నరేష్ నవీన్,బాబ్జి, పరమేష్ చంద్రశేఖర్, మొదలగు వారు పాల్గొన్నారు.





# నంద్యాల రైల్వే స్టేషన్ లో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్అభివృద్ధి పనుల సమీక్ష.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 17:

దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ధనుంజయ రావు బుధవారం నంద్యాల రైల్వే స్టేషన్ తనకి చేసి అభివృద్ధి పనులను సమీక్షించడం జరిగింది.రైల్వే స్టేషన్ ఆధునికరణల కోసం రూపొందించిన మాస్టర్ ప్లాన్ వివరణ అడిగి తెలుసుకున్నారు.ప్రయాణికుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచి అందంగా తీర్చిదిద్దడం కోసమే ఈ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలియజేశారు.రైల్వే స్టేషన్ పరిసరాలను రైల్వే ఇన్స్టిట్యూట్ మరియు రైల్వే కాలనీ తదితర ప్రదేశాలను పరిశీలించి అభివృద్ధి పనుల సమీక్ష చేశారు.క్రూ లాబీ తనిఖీ చేస్తూ లోకో పైలట్లో మరింత క్రమశిక్షణగా పని చేయాలని ప్రయాణికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు సిబ్బంది పనితీరును పని వేళలను సంబంధిత అధికారి రవి ప్రకాష్ తో సమీక్షించారు. అనంతరం ప్రత్యేక స్వీయ చోదక తనిఖీ క్యారేజ్ వాహనం ద్వారా నంద్యాల ఎర్రగుంట్ల లైను పరిశీలన కోసం వెళ్లడం జరిగింది.కార్యక్రమంలో ఆయనకు జనరల్ మేనేజర్ తో పాటు గుంటూరు డివిజన్ మేనేజర్ శ్రీనివాసరావు మరియు గుంతకల్లు డివిజన్ మరియు గుంటూరు గుంతకల్లు రైల్వే డివిజన్ అధికారులు, నంద్యాల స్టేషన్ మేనేజర్ దొరస్వామి, ఆర్ పి ఎఫ్ సిబ్బంది, ఇతర రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం గుంటూరు డివిజన్ అదనపు డిఆర్ఎం శ్రీనివాస్, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ హర్ష తదితర రైల్వే అధికారులు సిబ్బంది విశ్రాంతి గృహం రన్నింగ్ రూమును పరీక్షించడం జరిగింది.లోకో పైలట్లు మరియు గార్డులకు సంబంధించిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.

# వాయిధ్య,క్షవుర కళాకారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి.



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 17:

చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు .ఈ సందర్బంగా ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ నుండి 4 రోడ్ల సర్కిల్ వరకు జరిగిన ర్యాలీ పాల్గొని, అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలోని నగరంలోని శివాలయంలో జరిగిన వాయిధ్య, క్షవుర సంఘ కళాకారుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వాయిధ్య, క్షవుర కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని,గుర్తింపు కార్డు కల్గిన వాయిధ్య, క్షవుర కళాకారునికి 6000 ఫించన్ ఇవ్వాలని, ప్రతి కళాకారునికి ప్రభుత్వమే ఆ వృత్తులకు సంబందించిన పరికరాలను ఇవ్వాలని,ప్రభుత్వమే వారికీ 3సెంట్ల స్థలం ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వారికీ పట్టణాలలో కాలనీలు ఏర్పాటు చేయాలనీ, ప్రతి కళాకారులకు మండలాల్లో వారికీ ప్రభుత్వమే కమిటీ హాల్ ను ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో క్షవుర, వాయిధ్య సీనియర్ కళాకారులూ, మరియు ఆ వృత్తుల కళాకారులు వెంకటేశ్వర్లు, రుద్రవరం రాజు, బాల నరసింహులు, చింతకుంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యంశీల గూడానికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 17:

నంద్యాలలో జిల్లా ఆఫీస్ జిల్లా కలెక్టర్ కి ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం ఆయన కలిసి వినతిపత్రం ఇచ్చి ఆయనతో ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం పరిధిలో మాణిక్యమ సేల గూడెంలో 32 చెంచు కుటుంబాల వారు గత 30 ఏళ్లుగా ఇక్కడ నివాసముంటున్నారు. శిఖరం హఠకేశ్వరం మాణిక్యమ సేల ఈ మూడు చెంచు గూడేలకు అడవి హక్కుల క్రమ కమిటీలు ఏర్పాటుచేసి మూడుసార్లు ఫారెస్ట్ ఐటిడిఎ అధికారులు సర్వే చేశారు ఈ సర్వే నేపథ్యంలో హఠకేశ్వరం చెంచుగూడానికి మాత్రమే పట్టాలు మంజూరు చేయబడినవి, మాణిక్యమ సేల చెంచుగూడెం వివాసితులకు స్థల పట్టాలు మంజూరు చేయలేదు, చెంచు కుటుంబాలు యందు దయవుంచి తమరు పెద్దమనస్సు చేసుకొని మాణిక్యం సేల గూడానికి మంజూరు చేయించాలని నిర్మాణం చేపట్టాలని వారికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ని కోరగా స్పందించిన ఆయన సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆయన కలిసిన వారిలో ఓపిడిఆర్ అధ్యక్షులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బి.ఆర్ అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయ మార్గంలో నడవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 17: ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ కార్డియార్ లో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఛాయా చిత్ర ప్రదర్శనను జాయింట్ కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19న విజయవాడలో దాదాపు రూ.400 కోట్లతో 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో పాటు 125 అడుగుల డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా ఘనంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సామాజిక సమతా సంకల్పం ( జన్ బాగీదరి) కార్యక్రమాన్ని, ఛాయా చిత్ర ప్రదర్శన కలెక్టరేట్లో నిర్వహించడం జరిగిందన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని



రూపొందించిన గొప్ప దార్శనికుడని, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన మార్గం అనుసరణీయమని తెలిపారు. అనంతరం దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షులు లింగస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మన్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జీవన్ రాజు, దళిత సమాఖ్య జిల్లా అధ్యక్షులు కృష్ణ తదితరులు రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన సమాజానికి చేసిన సేవ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రమాలికను సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ డ్వామా పిడి రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, వివిధ దళిత సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

# సమగ్ర పంటల విధానం ఏదీ !

బుధవారం 17-1-2024

సంక్రాంతి సందర్భంగా అన్నదాతలను పొగడడం..రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం మినహా సంపూర్ణంగా రైతులకు మేలు జరగడం లేదు. ఏటా వారు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో ఆలోచన చేయడం లేదు. కేంద్ర రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ అమలు చేయాల్సి ఉంది. పంట వేయడం మొదలు..కొనుగోళ్ల వరకు వారికి సాయంగా ఉండాల్సిన వ్యవసాయ శాఖ నిర్వీర్యంగా మారింది. పంటలు ఏవి వేయాలో..ఏవి వేయరకూడదో తెలియచేస్తూ ముందుకు సాగాల్సి ఉంది. బియ్యం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నా..రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లు అనేవి ఏటా ఓ ప్రహసనంగా మారుతున్నాయి. పంటలను సకాలంలో కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించే పక్కా ఏర్పాట్లు జరగడం లేదు. కేంద్రం ఈ-నామ్ ప్రవేశ పెట్టినా రైతుల కష్టాలు తీరడం లేదు. పంటలకు జాతీయస్థాయిలో ధరలు వస్తాయని, కొనుగోళ్లు జరుగుతాయని అంతా భావించారు. మోడీ ఇచ్చిన హామీలు ఏవీ అమలు జరగడం లేదు.దీంతో ఏటా పంట ఉత్పత్తులు అమ్ముకోవడంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఏవైనా ఈ నామ్ కింద వ్యాపారులు తీసు కోవడం లేదు. మొన్నటికి మొన్న ఖమ్మంలో మిర్చి అమ్ముకోవడానికి రైతులు నానాయాతన పడ్డారు. ఏటా ఈ ప్రహసనం జరుగుతున్నా కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. మార్కెట్లలో కూడా పక్కాగా నిబంధనలు అమలు జరగడం లేదు. తెలంగాణలో గోదాముల సంఖ్య పెరిగి నా అందుకు తగ్గట్లుగా మార్క్‌ఫెడ్ కొనుగోళ్లు పెరగడం లేదు. ఈ పరిస్థితి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నదే కాదు..దేశ వ్యాప్తంగా ఇదే తీరుగా ఉంది. జిల్లాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ఒక ప్రహసనంగా మారింది. అధికారులు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయి నెలకొన్న పరిస్థితులకు పొంతన ఉంటడం లేదు. మిల్లర్లే నేరుగా కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రైతు భరోసాకేంద్రాలకు వచ్చిన రైతులను కూడా మిల్లర్ల వద్దకు పంపుతుండగా వారు తేమశాతంపై మరోసారి పరీక్ష చేస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ లక్ష్యం చాలా తక్కువగా ఉండటం వల్ల జిల్లాలో పండిన ధాన్యంలో దాదాపు 75 శాతం మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రబీ పంటలు సాగు పూర్తయిన తరువాత కుప్పలను నూర్పిడి చేసి విక్రయించుకునేలా సిద్ధం అవుతున్నారు. ప్రధానంగా మద్దతు ధరలు దకకడం లేదు. అలాగే తేమశాతం పేరుతో తరుగు దోపిడీ సాగుతోంది. దడవాయి కూడా తప్పడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి, ప్రభుత్వం ఆంక్షలు, రవాణా ఛార్జీలు,నిల్వ చేసుకునే అవకాశం లేని వారు పొలాల్లోనే విక్రయిస్తున్నారు. ప్రధానంగా వ్యాపారులు బిపిటి ధాన్యం కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు కూడా భారీగా పెరగడంతో తెలంగాణ వ్యాపారులు జిల్లాకుపెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిసింది. జిల్లాకు చెందిన మిల్లర్లు తేమశాతం నిబంధనతో ఆంక్షలుపెట్టడం వల్ల రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. దీంతో రైతులు మిల్లర్లు, వ్యాపారులకు పొలాల్లోనే విక్రయించుకుంటున్నారు. డెల్టా ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు పొలాల్లో కుప్పలు వేసి రెండో పంట వేశారు. మంచి ధర వచ్చినప్పుడు విక్రయించు కోవాలన్న లక్ష్యంతో వరిని కోసి కుప్పలు వేసి రబీ సాగు వైపు మొగ్గుచూపారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ఆధిపత్యం తగ్గించాలని, ఆర్‌బికే సిబ్బంది బాధ్యత తీసుకుని ఖచ్చితంగా కొనుగోలు చేస్తారని నిర్ధారణ అయిన తరువాతనే మిల్లర్ వద్దకు పంపాలని కోరారు. మాండూస్ తుపాను వల్ల నష్టపోయిన పైర్లకు సంబంధించి రైతులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఇకపోతే తెలంగాణలో పలు జిల్లాల్లో కంది రైతులకు వారు పండించిన కందులను మార్కెట్‌లో అమ్మడం ఇప్పుడు ఒక పరీక్షలా మారింది.మరోవైపు మద్దతు ధరలు పలకడం లేదు. మద్దతు ధర అందక ప్రైవేట్ వ్యాపారులకు కందులను తెగనమ్ముకుంటు న్నారు. మిర్చి, పత్తిరైతుల పరిస్తితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. మార్కెటింగ్ శాఖ అధికారులు పదేపదే చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం మార్పులు కానరావడం లేదు. మార్కెట్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న నిల్వలు అమ్ముకోలేక అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. మిర్చి,పత్తి రైతులు కూడా ఇదే రకమైన ఆందోళనలో ఉన్నారు. ఓ వైపు ధరలు లేక మరోవైపు కొనుగోళ్లు సాగక ఆందోళనగా చూస్తున్నారు. సంక్రాంతి వేళ ఆనందంగా ఉండాల్సిన అన్నదాతలు కొనుగోళ్లు లేక మరికొన్నిచోట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడం తలకుమించిన భారం అవుతోంది. దీనికితోడు గన్నీబ్యాగుల కొరత వారిని వేధిస్తోంది. ఇకపోతే నిల్వ చేయడానికి సరిపడా గోదాంలు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. రైతులకు వ్యవసాయ మార్కెట్‌లో తిప్పలు తప్పడంలేదు. ఇప్పటికైనా ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. 'ఈ-నామ్' విధానం పటిష్టపరచి జాతీయ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన ప్రణాళిక అమలు చేయాల్సి ఉంది. ఉన్నతాధి కారులు ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. మిరప, పసుపు పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనలో రైతులకు న్యాయం జరగగడం లేదు. మొత్తంగా సమస్యలను వదిలి పాలకులు తమ సొంత విధానాలను రుద్దతున్నారు. అలా కాకుండా క్షేత్రస్థాయి అవగాహనతో రైతు సంక్షేమకార్యక్రమాలు అమలుజరగాల్సిన అవసరం ఉంది.


# రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్

## అటుసినిమా రంగం..ఇటు రాజకీయరంగం - అన్నగా ప్రజల గుండెల్లో చిరస్థానం

విజయవాడ,జనవరి17 : తెలుగు రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన మహానటుడు, ఆధునిక సామాజికవేత్త నందమూరి తారకరాముడు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడిగా చరిత్ర కెక్కారు. ఆయన రాజకీయాల్లోకి రాకముందు స్తబ్దుగా ఉన్న రాజకీయరంగంలో కొత్త తరం ఉద్భవించింది. కొత్తవారు రాజకీయంగా పైకి వచ్చారు. ఎందరినో మంత్రులను, ఎంపిలను చేసిన గనత నాటి సిఎంగా ఎన్టీఆర్‌కు దక్కింది. అణగారిన కులాలను, వర్గాలను అక్కున చేర్చుకుని వారికి రాజకీయంగా పదవులను కట్టబెట్టారు. 1996 జనవరి జనవరి18న ఎన్టీఆర్ మహాభినిష్క్రమణ చేసి అప్పుడే ఇరవై

ఎనమిదేళ్లు దాటింది. అయినా నేటికీ ఆయన జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచపోయారు. ఉమ్మడి ఎపిలో ఆయన తెలుగుదేశం పార్టీని పెట్టి, 9నెలల స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించారు. ఆనాటి రాజకీయాల్లో ఆయన చరిత్ర సృష్టించారు. అన్నగా జనం గుండెల్లో నిలిచారు. ఇక చిత్రసీమలోనూ ఎందరికో చేయూతనిచ్చి ఆదుకున్నారు. అందుకే ఈ నాటికీ రామారావు జనం మదిలో అన్నగా కొలువై ఉన్నారు. తెలుగు చిత్రపరిశ్రమకు 'పెద్దాయన'గా నిలచిన నటరత్న యన్టీఆర్ నా అనుకున్నవారిని ఆదుకున్న తీరును ఈనాటికీ సినీజనం తలచుకుంటూ ఉన్నారు. అలా ఆయన అభిమానంతో వెలుగులు విరజిమ్మిన వారెందరో. తెరపై అనేక మార్లు శ్రీకృష్ణ పరమాత్మగా నటించి అలరించారు రామారావు. ఆపదలో ఉన్న భక్తులను ఆదుకొనే కన్నయ్యగా నటించడమే కాదు, నిజజీవితంలోనూ యన్టీఆర్ అదే తీరున సాగడం విశేషం. యన్టీఆర్ ఓ సారి నమ్మితే వారి కోసం ప్రాణమిస్తారని ప్రతీతి. యన్టీఆర్ విజయవాడలో చదువుకొనే రోజుల్లో నాటకాలు వేశారు. తాను సినిమా రంగంలో అడుగుపెట్టగానే, తన తమ్ముడు త్రివిక్రమరావును, పుండరీకాక్షయ్యను మదరాసు పిలిపించుకొని వారిద్దరినీ భాగస్వాములుగా చేసి ఎన్.ఏ.టి. సంస్థపై చిత్రాలను నిర్మించారు... ఆ తరువాత పుండరీకాక్షయ్యను సోలో ప్రొడ్యూసర్ గానూ చేశారు. రామారావుతో పుండరీకాక్షయ్య 'శ్రీకృష్ణావతారం, భలేతమ్ముడు, ఆరాధన' వంటి అనేక విజయవంతమైన చిత్రాలు నిర్మించారు. అలాగే తనతో ఎన్నో చిత్రాల్లో నటించిన సత్యనారాయణకూ 'గజదొంగ'కు కాల్ షీట్స్ ఇచ్చారు. ఆ సినిమా ఎంత పెద్ద హిట్టో చెప్పక్కర్లేదు... ఇక యన్టీఆర్ తో 'సంసారం, దాసి' చిత్రాల్లో నాయికగా నటించిన లక్ష్మీరాజ్యం అడగ్గానే 'నర్తనశాల'లో అర్జున, బృహన్నల పాత్రల్లో అభినయించి అలరించిన తీరును ఎవరు మాత్రం మరచి పోగలరు? తరువాతి రోజుల్లో ఆమె నిర్మించిన 'మగాడు'లోనూ యన్టీఆర్ నటించారు. అలాగే తనతో పలు చిత్రాల్లో నటించిన భానుమతి సొంత చిత్రాల్లో నటించారు రామారావు. యన్టీఆర్ 'తాతమ్మకల'లో నటించినందుకు భానుమతి కోరగానే ఆమెకు

కాల్ షీట్స్ ఇచ్చారు... యన్టీఆర్ వంటి సూపర్ స్టార్ కాల్ షీట్స్ ఇచ్చినా 'అమ్మాయి పెళ్ళి' అనే సాధారణ చిత్రం తీశారు భానుమతి. తన 'పల్లెటూరు'తోనే నాయికగా పరిచయమైన సావిత్రి దర్శకత్వం వహించిన 'మాతృదేవత'లో నటించి, ఆమెను డైరెక్టర్ గా ప్రోత్సహించారు. ఎన్టీఆర్ ఇటు రాజకీయ,చిత్రరంగాల్లో తనదైన ముద్రవేయడమే గాకుండా చరిత్ర సృష్టించిన మహనీయుడు. తెలుగు రాజకీయాల్లో చెరగని ముద్రవేసిన నాయకుడు ఎన్టీఆర్. ఆయన రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించారు.



# పులులపై విషప్రయోగంతో కలకలం

### త్వరలో మహారాష్ట్ర, తెలంగాణ అటవీ అధికారలు భేటీ

### పులల రోణ చర్యలపై సమగ్ర అధ్యయనం

ఆదిలాబాద్,జనవరి17

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పులులపై విషప్రయోగం ఇప్పుడు కలకలం రేపుతోంది. పులుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో కొందరు దుర్మార్గులు వాటిని మట్టుబెట్టడం ఆందోళన కలిగిస్తోంది. పదేళ్లుగా పులుల సంచారం పెరిగింది. తడోబా, తిప్పేశ్వరం నుంచి పులుల రాకపోకలు కొనసాగుతున్నాయి. జిల్లాలో 2015లో మొదటిసారిగా కదంబా అడవుల్లో పులిని గుర్తించారు. ఇక ఆ తర్వాత క్రమంగా పులుల సంతతి పెరుగుతూ వచ్చింది. కాగా, ఇటీవల జరుగుతున్న ఘటనలు వాటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందిన ఘటనపై ఈనెల మూడో వారంలో మహారాష్ట్ర, తెలంగాణ అటవీశాఖ అధికారుల మధ్య అంతర్రాష్ట్ర సమావేశం నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు. ఎన్‌టీసీఏ సూచనల మేరకు రెండు రాష్ట్రాల మధ్య పులుల ఆవాసాలు, కారిడార్‌ల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహాలపై జాయింట్ మీటింగ్ ఉండనున్నది. అప్పటిలోగా పులుల అన్వేషణను ఒక కొలిక్కి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. కాగజ్‌నగర్ పరిధి దరిగాం అటవీ ప్రాం తంలో రెండు పులులు మృతి చెందడంతో కలకలం రేగింది. ఇందులో ఒక పులి కళేబరాన్ని ఈ నెల 6న గుర్తించారు. రెండు పులుల మధ్య జరిగిన ఘర్షణలో ఆడపులి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. ఇక ఇంకో పులి గాయాలతో అడవుల్లో తిరుగుతున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇక ఆ తర్వాత రెండు రోజులకే మరో పులి కళేబరాన్ని అధికారులు గుర్తించారు. రెండు రోజుల వ్యవధిలోనే రెండు పులులు మృత్యువాత పడడం అటవీ శాఖ, జిల్లా ప్రజలను ఉలిక్కి పడేలా చేసింది. అటవీశాఖ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. చనిపోయిన పశువుపై విషం చల్లడంతో.. ఆ మాంసాన్ని తిన్న పులి చనిపోయిందని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వరుసగా రెండుపులుల మృతి అటవీ శాఖ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నది. ఎస్15, ఎస్9 పులుల మరణం అటవీ అధికారుల పర్యవేక్షణాలోపాన్ని చూయిస్తున్నది. రెండేళ్ల క్రితం ఎస్6 పులి నాలుగు పిల్లలకు జన్మనివ్వగా, ఇందులో ఒకటి గతంలోనే చనిపోయింది. మిగతా పిల్లలు ఎక్కడ ఉన్నాయనేది ఇప్పటివరకు తెలియదు. అయితే 8 నుంచి 10 వరకు పులులు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నాయని గతంలో అధికారులు ప్రకటించారు. వాటి సంతతి 30 వరకు పెరిగిందని భావిస్తున్నారు.అవి ఎక్కడ ఉన్నాయనే సమాచారాన్ని మాత్రం అధికారులు ఇప్పటివరకు ధ్రువీకరించడం లేదు. గోప్యతా కారణాలు చూపుతూ, జిల్లాలో ఎన్ని పులులు ఉన్నాయ నే విషయాన్ని కచ్చితంగా వెల్లడించడం లేదు. కొత్తగా వచ్చిన పులులు ఇక్కడ ఇమడలేక, సరైన ఆవాసం, కావాల్సిన జత కుదరక తిరిగి వేరే ప్రాంతాలకు వెళ్తున్నాయి. అయితే ఈ పులుల సంచారంపై అటవీ అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి పులులు 12 మార్గాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. కొన్ని ప్రాణహిత నదిని దాటి ఇంద్రావతి, తడోబా అభయారణ్యాలకు వెళు _న్నాయి. కానీ కవ్వాల్ అభయారణ్యం వైపు వెళ్లడం లేదని తెలుస్తున్నది.

విషప్రయోగంతో పులులు చనిపోయిన ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జిల్లా అటవీ శాఖ, మిగిలిన పులుల జాడ కోసం అడవిని జల్లెడ పడుతున్నది. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని వాంకిడి మండలం సర్కేపల్లి చుట్టూ ఉన్న భారీ గుట్టలు, దట్టమైన అడవిని నలువైపులా ట్రాకింగ్ చేశారు. ఈ క్రమంలోనే అధికారులు మూడు పులుల పాదముద్రలను గుర్తించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎస్-9, ఎస్-15 మృతి చెందగా, ఎస్-9(మగపులి) జతగా ఉన్న ఎస్-6(ఆడపులి)తో పాటు వాటి పిల్లలైన మరో రెండు పులుల పాదముద్రలు గుర్తించినట్లు తెలిసింది. దీంతో ఆ మూడు పులులు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

అయితే ఈ ఆరు పులుల్లో ఒకటి ఎప్పటి నుంచో తల్లిదండ్రులను వదిలేసి వేరుగా సంచరిస్తున్నదని, విషం తిన్న పులుల్లో అది ఉందా లేదా అనేది ఇప్పుడు సందేహంగా మారింది. ఈ విషయంలో అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.విషప్రయోగం చేసినట్లుగా అనుమానిస్తు న్న ఆరుగురిని అధికారులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. తామే విషప్రయోగం చేసినట్లు ఒప్పుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇకపోతే కాగజ్‌నగర్‌లో పులి మృతి చెందిన ఘటనపై ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమ ఎద్దును చంపిందన్న కోపంతోనే విషప్రయోగం చేసి పులిని హతమార్చినట్లు విచారణలో ముగ్గురు అంగీక రించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. విచారణ పూర్తయ్యాక ఘటనకు బాధ్యులైన అటవీశాఖ సిబ్బందిపైనా చర్యలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. దరిగాం గ్రామంతో పాటు సర్కేపల్లి, రెంగరీట్ గ్రామాలకు చెందిన 6 నుంచి 8 మందిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. దీంతో గడిచిన కొన్నిరోజులుగా ఆయా గ్రామాల్లో టెన్షన్ నెలకొంది. కాగా విషం తిన్నట్లు అనుమానిస్తున్న మిగిలిన పులులతో పాటు, కనిపించకుండా పోయిన పులుల ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

పులుల ఆచూకీ తెలిసే వరకు ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగేలా ఉంది.



# వైట్ అండ్ వైట్‌లో ఇచ్చి పడేసిందిగా


ఈ స్టార్ డాటర్ అందం హొయలు మతులు చెడగొడుతున్నాయ్.

వైట్ అండ్ వైట్‌లో ఇచ్చి పడేసిందిగా కవులు కాని వారు కూడా కాళిదాసులైపోతారు ఈ అందాన్ని చూస్తే. బికినీలు స్విమ్ సూట్లు వేస్తేనే హాట్ గా ఉన్నట్టా..? అప్పుడప్పుడు తెల్ల చొక్కాల్లో కూడా అంతే వేడి పెంచేయొచ్చు అని నిరూపిస్తోంది జాన్వీ కపూర్. ఈ స్టార్ డాటర్ అందం హొయలు మతులు చెడగొడుతున్నాయ్.


కెరీర్ ఆరంభం చిట్టి పొట్టి నిక్కర్లతో మతులు చెడగొట్టిన జాన్వీ కపూర్ తనకంటూ భారీ ఫాలోయింగ్ వచ్చాక మాత్రం నెమ్మదిగా ఫ్యాషన్ సెన్స్ పరంగా పరిణతితో వ్యవహరిస్తోంది. డీసెంట్ గా కనిపిస్తూనే, మాస్ ని టచ్ చేయడమెలానో చేసి చూపిస్తోంది.తాజాగా వైట్ అండ్ వైట్ లుక్ లో జాన్వీ కపూర్ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెట్టింది. సింపుల్ గా వైట్ డిజైనర్ షర్ట్ ధరించి కాంబినేషన్ బ్లాక్ జీన్స్ తో మెరిసిపోయింది ఈ బ్యూటీ. ఫ్రీస్టయిల్ లో తనలోని ఫ్యాషనిస్టా కంటెంట్ ని జాన్వీ ఎలివేట్ చేసిన తీరు ఆశ్చర్యపరిచింది. ఆ అందమైన నేరేడు కళ్లను చక్రాల్లా తిప్పుతూ హార్ట్ బీట్ ని లయ తప్పేలా చేసింది ఈ అమ్మడు. మొత్తానికి దేవర చిత్రంతో తెలుగు యువత గుండెల్ని ముక్క చెక్కలు చేయడమెలాగో ప్రాక్టికల్ గా చూపిస్తుందనే భావించాలి. ప్రస్తుతం ఈ హాట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది

# టాప్ లెస్ లో మృణాల్.. వ్వాటే లుక్

హిందీలో వరుసగా నటించినా తెలుగులో మాత్రం ఆచితూచి సినిమా కథలను ఎంచుకుంటూ ముందుకు వెళ్తోంది మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చోటు సంపాదించుకున్న బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. అందమైన ప్రేమ కథగా తెరకెక్కిన ఈ చిత్రంలో నూర్జహాన్ పాత్రకు ప్రాణం పోసి అందరి మనసుల్లో సీతగా నిలిచిపోయింది. దీంతో ఈ భామ ఇక తెలుగులో వరుస సినిమాల్లో నటిస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఈ భామ అలా చేయలేదు. హిందీలో వరుసగా నటించినా తెలుగులో మాత్రం ఆచితూచి సినిమా కథలను ఎంచుకుంటూ ముందుకు వెళ్తోంది మృణాల్ ఠాకూర్. ఎన్ని అవకాశాలను వస్తున్నా సెలెక్ట్ గా కథలను ఎంచుకుంటోందట. అందుకే సీతారామం వచ్చి చాలా కాలమైనా తెలుగులో రెండు ప్రాజెక్టను మాత్రమే ఓకే చేసింది. వీటిలో ఓ సినిమా ఇటీవలే రిలీజ్ అయ్యి సూపర్ హిట్ గా నిలిచింది. నేచురల్ స్టార్ నాని నటించిన హాయ్ నాన్న మూవీ.. గతేడాది డిసెంబర్ లో రిలీజ్ అయింది. ఈ సినిమాలో యష్ణగా తన నటనతో ఆకట్టుకుంది మృణాల్. ప్రస్తుతం విజయ్ దేవరకొండ హీరోగా ప్రముఖ దర్శకుడు పరుశురామ్ తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ స్టార్ మూవీ లో నటిస్తోంది. ఈ సినిమా సంక్రాంతికి రిలీజ్ కావాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. అయితే మృణాల్ కూడా తెలుగు ఇండస్ట్రీలో గుర్తుండిపోయే పాత్రలను చేయాలని తాను అనుకుంటున్నట్లు ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అందుకే పాత్రల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. దీంతో టాలీవుడ్ అవకాశాల పట్ల ఆమె నిబద్ధతను మెచ్చుకోవాల్సిందేనని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, సోషల్ మీడియాలో కూడా ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే మృణాల్ కు చెందిన ఓ ఫొటో.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందులో ఆమె టాప్ లెస్ లో ఘాటుగా లుక్ ఇచ్చింది. కుర్రాళ్ల గుండెల్లో మంటలు రేపింది. బ్లాక్ అండ్ వైట్ మోడ్ లో ఉన్న ఆ పిక్ కు ఫ్యాన్స్ ఫిదా అయ్యి లైకుల వర్షం కురిపిస్తున్నారు. ఫైర్ ఎమోజీస్ పెడుతూ కామెంట్ల బాక్స్ నింపేస్తున్నారు. అయితే ఆ ఫొటో మూడేళ్ల క్రితం మృణాల్ పోస్ట్ చేసిందట



# అందాల శ్రద్ధా క్యూట్ సెల్ఫీ అదుర్స్



తాజాగా మరో అందాల ఫోటో షూట్ ని సోషల్ మీడియా ద్వారా శ్రద్ధా పంచుకుంది. ఈసారి సెల్ఫీ అందాలను నెట్టింట షేర్ చేసిన శ్రద్ధా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమా తో తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. ఈ అమ్మడు కెరీర్ ఆరంభించి చాలా కాలం అయ్యింది. ఇప్పటి వరకు కమర్షియల్ గా భారీ విజయాలను సొంతం చేసుకోవడంలో విఫలం అయ్యింది. అయినా కూడా ఇన్నాళ్లు కెరీర్ లో నిలకడగా రానిస్తూనే ఉంది. తెలుగు సినిమాలతో పాటు కన్నడ, తమిళ, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేయడం ద్వారా ఇన్నాళ్లు అయినా కూడా కంటిన్యూ అవుతూనే ఉంది. ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. అందుకే ఈ అమ్మడికి ఆఫర్లు కంటిన్యూ అవుతున్నాయి. తాజాగా మరో అందాల ఫోటో షూట్ ని సోషల్ మీడియా ద్వారా శ్రద్ధా పంచుకుంది. ఈసారి సెల్ఫీ అందాలను నెట్టింట షేర్ చేసిన శ్రద్ధా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నడుము నాభి అందాలను చూపిస్తూ మిర్రర్ సెల్ఫీలో ఈ అమ్మడి అందాలను నెటిజన్స్ తెగ ఆస్వాదిస్తున్నారు. సాధారణంగా హీరోయిన్స్ ఇండస్ట్రీలో నెగ్గుకు రావాలి అంటూ ఏడాదికి కనీసం ఒకటి రెండు అయినా హిట్స్ ఉండాల్సిందే. కానీ శ్రద్ధా కి ఆ హిట్స్ లేకుండానే ఇన్నాళ్లు కంటిన్యూ అవుతోంది. ముందు ముందు అయినా ఈ అమ్మడికి కమర్షియల్ గా గట్టి హిట్స్ దక్కేనా చూడాలి

# అందాల దివి పండుగ స్పెషల్ షో

తెల్లని చీర కట్టులో నడుము అందం చూపిస్తూ హొయలు పోతున్న దివి ని నెట్టింట చూసి అంతా కూడా వావ్ అంటూ కితాబిస్తున్నారు. తెలుగు ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గా ఎంట్రీ ఇవ్వడమే తక్కువ. ఒకవేళ తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలో అడుగు పెట్టినా కూడా అందాల ఆరబోత విషయంలో ఉత్తరాది ముద్దుగుమ్మలతో పోటీ పడటం కష్టం ఉన్నట్టు ఒకప్పుడు అభిప్రాయం ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తెలుగు ముద్దుగుమ్మలు ఉత్తరాది ముద్దుగుమ్మలను మించి అందాల ఆరబోత చేస్తూ ఆకట్టుకుంటూ ఉన్నారు. హీరోయిన్ గా పెద్దగా సక్సెస్ లు రాకున్నా కూడా సోషల్ మీడియా ద్వారా ముద్దుగుమ్మ దివికి మంచి గుర్తింపు లభించింది. బిగ్ బాస్ కి వెళ్లి వచ్చిన తర్వాత ఈ అమ్మడి కెరీర్ టర్న్ అయ్యింది. బిగ్ బాస్ తర్వాత కొన్ని చిన్న సినిమాల్లో హీరోయిన్ గా నటించిన దివికి ఆశించిన స్థాయిలో హిట్స్ పడలేదు. కానీ ఇలాంటి ఫోటో షూట్స్ కారణంగా మంచి ఫాలోయింగ్ దక్కింది అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి సంక్రాంతి సందర్భంగా ఇలా తెల్లని చీర కట్టులో ఆకట్టుకుంది. తెల్లని చీర కట్టులో నడుము అందం చూపిస్తూ హొయలు పోతున్న దివి ని నెట్టింట చూసి అంతా కూడా వావ్ అంటూ కితాబిస్తున్నారు. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలకు చాలా మంది కామెంట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో మరోసారి దివి తన అందంతో వైరల్ గా మారింది. ఇంతటి అందగత్తె కి టైర్ 2 హీరోల సినిమాల్లో కూడా ఛాన్స్ లు రాకపోవడం దారుణం అన్నట్టు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు



# పుష్ప 2 స్పెషల్ ఐటం ఎవరు..?



ఆగష్టులో రిలీజ్ కాబోతున్న పుష్ప 2 అప్డేట్స్ పై అల్లు ఫ్యాన్స్ తో పాటుగా పుష్ప సినిమా లవర్స్ అంతా కూడా ఎగ్జైటింగ్ గా ఉన్నారు ఆగష్టులో రిలీజ్ కాబోతున్న పుష్ప 2 అప్డేట్స్ పై అల్లు ఫ్యాన్స్ తో పాటుగా పుష్ప సినిమా లవర్స్ అంతా కూడా ఎగ్జైటింగ్ గా ఉన్నారు. పుష్ప రాజ్ వీర విన్యాసం తెర మీద చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఉన్నారు ప్రేక్షకులు. వేర్ ఈజ్ పుష్ప అంటూ ఆమధ్య వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలను డబుల్ చేసింది. టీజర్ చివర్లో ఇది పుష్ప గాడి రూల్ అంటూ పుష్ప రాజ్ ఆడియన్స్ కి పూనకాలు తెప్పించేశాడు. సినిమాలో హీరో పాత్రకు ఆడియన్ కనెక్ట్ అయితే సినిమా హిట్ అయినట్టే లెక్క. పుష్ప రాజ్ పాత్రకు సౌత్ ఆడియన్స్ కాదు బీ టౌన్ ప్రేక్షకులు కూడా బాగా కనెక్ట్ అయ్యారు. ఆ క్యారెక్టర్ వారికి బాగా ఎక్కేసింది. అందుకే పుష్ప హిందీ లో సెన్సేషనల్ హిట్ అయ్యింది. పుష్ప 2 కూడా అదే రేంజ్ లో ఫలితాన్ని రాబట్టాలని సుకుమార్ ప్లాన్ చేస్తున్నాడు. పుష్ప 1 లో స్పెషల్ ఐటం సాంగ్ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఉ అంటావా మావ ఉ ఉ అంటావా అని సమంత చేసిన రచ్చ అందరికీ తెలిసిందే. పుష్ప 2 లో కూడా అదే రేంజ్ పాటని ప్లాన్ చేస్తున్నారట సుకుమార్. మళ్లీ సమంతనే పుష్ప 2 లో స్పెషల్ ఐటం కి తీసుకోవాలని అనుకున్నారట. అయితే సమంత అందుకు ఆసక్తిగా లేదని టాక్. పుష్ప 2 స్పెషల్ సాంగ్ ఛాన్స్ కోసం బాలీవుడ్ భామలు కూడా స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. పాన్ ఇండియా మోస్ట్ ఎవైటెడ్ మూవీలో ఐటం సాంగ్ అంటే దుమ్ము దులిపేయడం ఖాయం. అందుకే సమంత ప్లేస్ లో ఆడిపాడేందుకు భామలు ఆసక్తి చూపిస్తున్నారు. పుష్ప 2 లో స్పెషల్ సాంగ్ కోసం దిశా పటాని ఓకే అన్నట్టు టాక్. ఆమె కాదు బీ టౌన్ హాలిలిట్ బ్యూటీ ఊర్వశి రౌతెలా కూడా ఈసారి ఉ అనేందుకు రెడీ అంటుందట. ఐతే మేకర్స్ మాత్రం పుష్ప 2 లో ఈ స్పెషల్ సాంగ్ ప్లానింగ్ కూడా నెక్స్ట్ లెవెల్ లో చేస్తున్నారట. మాస్ ఆడియన్స్ ని మెప్పించే ఈ స్పెషల్ ఐటం సాంగ్స్ విషయంలో సుకుమార్ కి పర్ఫెక్ట్ ప్లానింగ్ ఉంటుంది. ఆర్యలో అ అంటే అమలాపురం నుంచి పుష్ప 1 లో ఉ అంటావా వరకు తను తీసే సినిమా కథను బట్టి ఆ సాన్ ప్లానింగ్ ఉంటుంది. పుష్ప 2 తో మరోసారి ఆ రేంజ్ హంగామా చేయాలని చూస్తున్నాడు సుకుమార్. దేవి ట్యూన్.. బన్నీ డ్యాన్స్ తో పుష్ప 2 లో సాంగ్ ని కూడా బ్లక్ బస్టర్ చేసేలా చూస్తున్నారు. మరి పుష్ప 2 సాంగ్ ఉ అంటావాని మించిపోతుందా లేదా అన్నది సినిమా వస్తేనే చెప్పగలం